క్లుప్తంగా

జెడ్పీ సీఈఓను కలిసిన ఉద్యోగులు



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

చుంచుపల్లి: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.నాగలక్ష్మిని తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం కలిసి వారి సమస్యలను విన్నవించారు. నాలుగో తరగతి ఉద్యోగులు ప్రభుత్వ సెలవు దినాల్లో పని చేసినందుకుగాను కాంపెన్సేటరీ లీవులు మంజూరు చేయాలని, అదేవిధంగా జిల్లా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ సీనియార్టీ లిస్టుని తయారు చేసి అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు, సభ్యులు శర్మ, భాగ్యలక్ష్మీ, ఉష, విజయ్, నాగేశ్వరరావు, లక్ష్మీ పాల్గొన్నారు.

ఉత్తమ గృహాల పరిశీలన

ఇల్లెందు: ఇల్లెందు ఏరియాలో సింగరేణి దినోత్సవం సందర్భంగా ఉత్తమ గృహాలను పరిశీలించారు. శనివారం పట్టణంలోని జేకే కాలనీ, ఓల్డ్ కాలనీని సింగరేణి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్లను సందర్శించి పరిశీలించారు. హరితగృహాల ఎంపిక కోసం క్వార్టర్ల వద్ద పెరుగుతున్న మొక్కలు ఆహ్లాదకరమైన పచ్చదనంతో నిండిన గృహాలను ఎంపిక చేశారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎన్విరాన్‌మెంట్ అధికారి ధనుంజరెడ్డి, కమిటీ సభ్యులు శివ వీరకుమార్, వెంకటేశం, అజయ్ తదితరులు ఉన్నారు.

కార్మిక కుటుంబ సభ్యులకు క్రీడాపోటీలు

టేకులపల్లి: సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని శనివారం టేకులపల్లి సింగరేణి కాలనీలో కార్మికుల కుటుంబ సభ్యులైన మహిళలకు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు వీసం రమ, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేటీసీ సీనియర్ పర్సన్ ఆఫీసర్ అజయ్ పాల్గొన్నారు.

బస్సు వచ్చేంత వరకు ఉద్యమిస్తాం

ఇల్లెందురూరల్: పల్లెలకు ఆర్టీసీ బస్సు వచ్చేంత వరకు ఉద్యమిస్తామని పీవోడబ్ల్యూ మండల కార్యదర్శి ముత్తమ్మ, బోయితండా మాజీ సర్పంచ్ సంతు స్పష్టం చేశారు. మండలంలోని బోయితండా గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లోని కూడళ్లలో శనివారం ధర్నా నిర్వహించారు. అధికారులు తక్షణం స్పందించి ఆర్టీసీ బస్సును ప్రతీ పల్లెకు ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు ఇస్లావత్ కోటేష్, కౌసల్య, బుజ్జి, రోజా, పాపయ్య, భద్రు, హరిలాల్, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలు ఉధృతం చేస్తాం

టేకులపల్లి: కోయగూడెం ఓసీ, సాగు భూములకు పట్టాలు, జాతీయ రహదారి నిర్వాసితుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడగా ఈసం నరసింహారావు, కడుదుల వీరన్న, పూనెం చంద్రశేఖర్, కుంజ రమేష్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆహారోత్సవం

ఇల్లెందురూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఆహారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి మధ్యాహ్న భోజనం వంట తయారీ విధానం, వినియోగిస్తున్న కూరగాయలు, విద్యార్థులకు వడ్డిస్తున్న తీరును స్వయంగా చూపించారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు మధ్యాహ్నభోజనం అరగించారు.

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు భోజనం చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ నవీన్ రాథోడ్, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు అరెగల నరసింహారావు పాపకొల్లు హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నాయకులు భోజనం చేశారు. హెచ్ఎం ఎస్కే మీరా సాహెబ్, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

జూలూరుపాడు: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు ఇళ్లు ఇవ్వాలని కోరుతూ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ శనివారం తహసీల్దార్ కె.స్వాతి బిందుకు వినతి పత్రం అందజేశారు. సమితి మండల కార్యదర్శి సుమన్, తదితరులు ఉన్నారు.

అలంకరణ సామగ్రి..



క్రిస్మస్ ట్రీలు..



కొనుగోలు చేస్తున్న ప్రజలు



క్రిస్మస్ సందడి షురూ..



- జోరుగా అలంకరణ సామగ్రి కొనుగోళ్లు
- విభిన్న రంగుల్లో స్టార్లు, క్రిస్మస్ ట్రీల అమ్మకం

సండే స్పెషల్



అమ్మకానికి సిద్ధంగా ఉన్న స్టార్లు, (ఇన్‌సెట్) శాంతాక్లాజ్ నమూనా బొమ్మ

పాల్వంచ: డిసెంబర్ మాసం అనగానే మొదట గుర్తు వచ్చేది క్రిస్మస్. యేసుక్రీస్తు మానవ రూపంలో భూమిపై పుట్టిన రోజు గుర్తుగా క్రైస్తవులు జరుపుకుంటారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సంబురాలు జరుపుతుంటారు. దీంతో డిసెంబర్ నెలంతా క్రిస్మస్ సందడి కనిపిస్తుంటుంది. పలు చర్చిలు, సంఘాలు, వివిధ వర్గాలు సైతం సెమీ క్రిస్మస్ ఆరాధనలు చేస్తుంటారు. చర్చిల నిర్వాహకులు, సభ్యులంతా కలిసి ఆయా చర్చిలకు చెందిన సంఘస్తుల ఇళ్లకు తిరిగి క్యారల్స్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా పాటలు పాడి, ప్రార్థన చేసి, కేక్ తినిపించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపి, న్యూయర్ క్యాలండర్స్ అందిస్తున్నారు.

కొనుగోళ్ల సందడి

మార్కెట్ ఏరియాలో క్రిస్మస్ మెటీరియల్ అమ్మకాల సందడి నెలకొంది. కొన్ని ప్రత్యేక షాపుల్లో క్రిస్మస్ మెటీరియల్ అమ్ముతున్నారు. స్టార్లు, క్రిస్మస్ ట్రీస్, శాంతాక్లాజ్, తోరణాలు, లైటింగ్ దండలు, శాంత క్లాజ్ క్యాప్‌లు, గ్లౌజ్‌లు, లైట్లు, క్రిస్మస్ తోరణాలు, బోర్డ్స్, చాక్లెట్స్, అమ్మకాలు జోరందుకున్నాయి. కొనుగోలు చేసేందుకు క్రైస్తవులు ఉత్సాహం చూపిస్తున్నారు.

చర్చిలు, ఇళ్ల అలంకరణ..

క్రిస్మస్ శోభ ఉట్టి పడేలా పలు చర్చిలను, ఇళ్లను ప్రత్యేకంగా అలకంరిస్తున్నారు. క్రిస్మస్ ట్రీలను మిరుమిట్లు గొలిపేలా అలంకరిస్తున్నారు. వీటి అలంకరణలో శోభాయమానంగా కనిపిస్తుంది. పశువుల పాకలో బాలయేసుగా పుట్టిన సెట్టింగ్‌లను వేసుకుంటారు. దీంతో క్రిస్మస్ సందడి మొదలైంది.

యేసు జననానికి గుర్తుగా స్టార్..



క్రీస్తు జన్మించిన విషయాన్ని నక్షత్రం ద్వారా గుర్తించారు. ఆ ప్రదేశాన్ని నక్షత్రం దారి చూపించడంతో పశువుల పాకలో ఉనన యేసును గుర్తించారు. దీనికి గుర్తుగానే స్టార్స్ ఏర్పాటు చేసుకుని అలంకరించుకుని సంతోషిస్తుంటాం.

– వాసమల్ల భూషణం, పాస్టర్

గిరాకీ బాగుంది



క్రిస్మస్ మెటీరియల్ అమ్మకాలు బాగుంది. అలంకరణ మెటీరియల్‌ను ప్రత్యేకంగా తెప్పించి అమ్ముతుంటాం. ప్రతీ ఒక్కరు క్రిస్మస్ పండుగకు రకరకాల మెటీరియల్స్ కావాలని ఆర్డర్లు సైతం ఇస్తుంటారు. పండగ గిరాకీ బాగుంది.

– కబీర్, షాపు నిర్వాహకుడు

పేద ప్రజల కోసం నిరంతర పోరాటం



మాట్లాడుతున్న సాబీర్‌పాషా

సింగరేణి(కొత్తగూడెం)/ జూలూరుపాడు: పేద ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరాయంగా పోరాటం కొనసాగిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా అన్నారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దార ఫంక్షన్‌హాల్‌లో కొత్తగూడెం, టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు మండలాల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ శత వసంతాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా గ్రామ, గ్రామానా ఉత్సవాలు జరిపేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని, ఈనెల 26న, జిల్లా వ్యాప్తంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఈనెల 30న నల్గొడలో భారీ బహిరంగ సభ, ముగింపు సభ ఖమ్మంలో నిర్వహిస్తామన్నారు. చంద్రగిరి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్ర కుమార్, దుర్గరాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, భుక్యా దస్రు, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వీరస్వామి, కందుల భాస్కర్, రత్నకుమారి, పహీమ్, శ్రీను, లింగయ్య, నాగుల్‌మీరా, మధు, వెంకటేశ్వర్లు, సీతయ్య, చాంద్‌పాషా, రాజు, నాగేశ్వరరావు, వెంకటప్పయ్య, శివకృష్ణ, లచ్చయ్య, వంశీ, పవన్, రాము పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు: కిడ్నీ వ్యాధుల బాధితుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ శనివారం స్థానిక పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాయకులు నాగుల్‌మీరా, సామేలు, ఎస్.కే.చాంద్ పాషా, మధు, నాగేశ్వరరావు, వీరస్వామి, శివకృష్ణ, ప్రభాకర్, లచ్చయ్య, వంశీ పాల్గొన్నారు.

క్యాషియర్‌పై దాడి

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్‌లోని నవీన్ బార్ రెస్టారెంట్ క్యాషియర్ శెట్టిపల్లి ప్రణయ్‌పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి, చంపుతామని బెదిరింపులకు పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వనటౌన్ సీఐ కరుణాకర్ వివరాల ప్రకారం.. రాంనగర్‌కు చెందిన నల్లా కిషోర్, మణుగూరుకు చెందిన రుపేందర్ డబ్బులు ఇవ్వకుండా బార్‌లో సామాన్లు ధ్వంసం చేస్తున్న క్రమంలో ప్రశ్నించిన క్యాషియర్ ప్రణయ్‌పై దాడి చేసి పెట్రోల్ పోసి చంపుతామని బెదిరించారు. ప్రణయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

బూత్ కమిటీల ఎన్నిక

జూలూరుపాడు: మండలంలో శనివారం బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికను బీజేపీ ఎన్నికల పరిశీలకులు కొవ్వూరు నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నవరపు సత్యనారాయణ, ఏన్కూర్ మండల అధ్యక్షుడు రమేష్, నరసింహారావు, భూక్యా శ్రీను, భూక్యా రమేష్, నిమ్మటూరి రామారావు, రవి, నాగేశ్వరరావు, రాజేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పాల్వంచ: ఎస్సీ వర్గీకరణ కోరుతూ జనవరి 27న హైదరాబాద్‌లో చేపట్టే లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ వేపూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందన్నారు. ఇన్‌చార్జ్ ఇసనపల్లి అశోక్, నాయకులు కొత్తపల్లి సోమయ్య, దేవంగి రమణయ్య, రామ్మూర్తి, గురునాథం, వెంకటేశ్వర్లు, శ్రీను, బాబు, హుస్సేన్, సారథి, మోహన్ రావు, కాంతారావు, రాంబాబు, సూర్యవాణి పాల్గొన్నారు.

ధ్యానంతోనే మానసిక ప్రశాంతత



ర్యాలీని ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు

పాల్వంచ: ధ్యానంతోనే ప్రతీ ఒక్కరిలో మానసిక ప్రశాంతత లభిస్తుందని కేటీపీఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పిరమిడ్ స్పిరుచ్వల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో డీఏవీ, అభ్యుదయ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సీఈ ప్రారంభించి మాట్లాడుతూ ఏకగ్రతకు ధ్యానం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ఎం.శ్రీనివాసరావు, యుగపతి, డీవైసీసీ ఎ.నాగరాజు, డీఏవీ ప్రిన్సిపాల్ షాజీ, అభ్యుదయ ప్రిన్సిపాల్ రమ, ధ్యాన గురువులు వై.నాగేశ్వరరావు, సారయ్య, సీహెచ్.శ్రీనివాసరావు, సుధ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో లక్ష్యసాధన సాధ్యం

సింగరేణి(కొత్తగూడెం): అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యసాధన సాధ్యమవుతుందని కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.శాలేంరాజు అన్నారు. ఏరియా పరిధిలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ)లో శనివారం రక్షణ పక్షోత్సవ కమిటీ విజిట్ చేశారు. ఈ సందర్భంగా రక్షణ ప్రతిజ్ఞ చేసి ఆయన మాట్లాడారు. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి శంకర్‌బాబు, కమిటీ కన్వీనర్ తిరుమలరావు, ఆర్‌సీహెచ్‌పీ ఎస్ఈ కరీముల్లా, కమిటీ సభ్యులు గాబ్రేడ్‌రాజు, మహేంద్రనాథ్, హనుమాన్ గౌడ్, డి.వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, శ్రీనివాస్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అన్నదాత మహోత్సవం



బహుమతి అందజేస్తున్న బ్యాంక్ అధికారులు

పాల్వంచరూరల్: ఎస్‌బీఐ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత మహోత్సవాన్ని మండల పరిధిలోని ఉల్వనూరు గ్రామంలో శనివారం ఎస్‌బీఐ కిన్నెరసాని బ్రాంచ్ నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకుని సకాలంలో రెగ్యులర్‌గా చెల్లిస్తున్న మహిళ రైతులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎస్‌బీఐ ఆర్‌బీఓ శ్రీకరేంద్రా, ఫీల్డ్ ఆఫీసర్ కె.వెంకటతేజ, ప్రకాశ్‌రావు స్థానికులు మంగయ్య, భిక్షమయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

గణితంలో రాణించాలి



కొత్తగూడెం అర్బన్: విద్యార్థులకు క్విజ్ పోటీలు..



ఇల్లెందు రూరల్: నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

విద్యార్థులు గణితంలో రాణించాలని పలువురు వక్తలు అన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



టేకులపల్లి: ముగ్గుల పోటీలు..

పకడ్బందీగా సర్వే చేపట్టాలి



సర్వేను పరిశీలిస్తున్న డీఎల్పీఓ రమణారావు

జూలూరుపాడు: ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను డీఎల్పీఓ రమణరావు ఆదేశించారు. మండలంలోని కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం కొత్తగూడెం ఆయన పరిశీలించారు. అనంతారం, నల్లబండబోడు, సురారం గ్రామాల్లో ఆయన పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై ఆరా తీశారు. ఎంపీఓ టి.తులసిరామ్, కార్యదర్శులు శైలజ, పద్మ, హరిబాబ పాల్గొన్నారు.

రేపు సింగరేణి ఆవిర్భావ వేడుకలు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సోమవారం నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ ప్రధాన వేడుకల్లో కార్మికులు, కార్మిక కుటుంబాలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జీఎం పర్సనల్ కోడూరి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సంస్థలో అభివృద్ధి కార్యక్రమాలు, నూతన సాంకేతికతకు సంబంధించిన అనేక అంశాలకు సంబంధించి సుమారు 27 స్టాళ్లు, లంగాణ హ్యాండీక్రాఫ్ట్స్ కార్పొరేషన్ స్టాళ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నామన్నారు. అనంతరం వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ (ఐఆర్‌వింగ్), డీజీఎం వెల్ఫేర్ రాజేంద్రప్రసాద్, డీవైపీఎం కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి. శ్రీనివాసరావు, వెల్ఫేర్ పీఏ కే.వరప్రసాద్‌రావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎంసీ పాసినెట్, సేవా కో ఆర్డినేటర్ షరీఫ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలి



తనిఖీలు చేపడుతున్న సీఐ సురేష్

టేకులపల్లి: గంజాయి, మాదకద్రవ్యాలు అమ్మినా, సేవించినా కఠిన చర్యలు ఉంటాయని వాటికి బానిసలై యువత బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సీఐ తాటిపాముల సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు టేకులపల్లి మండలంలో ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలంతో టేకులపల్లి మండలంలో సోదాలు చేపట్టారు. మండలంలోని వాగొడ్డుతండా, ముత్యాలంపాడుక్రాస్‌రోడ్, బీ కాలనీ గ్రామాల్లో పాత గంజాయి నేరస్తుల నివాసాల్లో, ప్రధాన కూడళ్లు, నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మైనింగ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: అక్రమాలకు నిలయంగా మారిన పాల్వంచ తోగ్గుడెం క్వారీ నిర్వహణ దారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయ నాయకుల అండదండలతో క్వారీ నిర్వాహకుల ఆగడాలకు అడ్డే లేకుండాపోతోందన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమ మైనింగ్, రవాణాను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

ఇల్లెందురూరల్: ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ కులస్తులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కల్పించి న్యాయం చేయాలని ఏజెన్సీ గౌడ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నరాటి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండలంలోని పోలారం గ్రామంలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు ఉమ్మగాని సత్యం, శ్రీరాం కోటయ్య, వెంకటేశ్వర్లు, బత్తిని రాంమ్మూర్తి, తిరుపతి, ఎల్లయ్య, సాయన్న, రాంమ్మూర్తి, సంపత్, పబ్బు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలు సరికాదు



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పాల్వంచ: అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. నాయకులు జాలే జానకీ రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహిపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, భాస్కర్‌రావు, బద్ది కిషోర్, ఎస్‌వీఆర్‌కె.ఆచార్యులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఇల్లెందు: అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఇల్లెందులో దిష్టిబొమ్మను దహనం చేశారు.

మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



ఇల్లెందు: కేక్ కట్ చేస్తున్న అభిమానులు



జూలూరుపాడులో..

ఇల్లెందు: ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని జగదాంబా సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అబ్బూరి సునిల్, రాము, బాబూరావు, భూక్యా శంకర్, కార్తీక్, కుందన్, సిద్ధూ, రమేష్, పుల్లఖండం సుబ్బారావు, అర్వ శివ తదితరులు ఉన్నారు.

సుజాతనగర్: మండలంలోని సింగభూపాలెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. నల్లగొర్ల గోపాలరావు, చిమట జంపయ్య, పాదిల వంశీ, బూరుగు ప్రసాద్, నల్లగొర్ల నాగరాజు, పెద్ద వెంకన్న, ఎన్. వెంకటేష్, ఉగ్గం వెంకయ్య, మల్లయ్య, నూకల సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: టేకులపల్లి సెంటర్‌లోని దివంగత నేత వైఎస్సార్ విగ్రహం వద్ద అభిమానులు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. జగన్మోహన్ రెడ్డి అభిమానులు రెడ్యా నాయక్, అంతోటి రాకేష్, పర్వతపు ఉపేంద్ర చారి, కాలే అభినయ్, బానోత్ బాబురావు, బాదావత్ కోటేష్ ఉన్నారు.

జూలూరుపాడు: మండలకేంద్రంలో వైఎస్ జగన్, వైఎస్సార్ అభిమానులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి కేక్ కట్ చేసి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. దుద్దుకూరి నరసింహారావు, శీరంశెట్టి భూపతిరావు, దుపాటి వెంకటరాజు, నరసింహారావు, యలమద్ది కామేశ్వరరావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): రామవరంలోని సీఆర్‌పీ క్యాంపులో, సెంట్రల్ వర్క్‌షాపు టెంపుల్‌లో ప్రకృతి హరిత దీక్ష నిర్వాహకులు రాజశేఖర్ పూల మొక్కలు నాటారు.



టేకులపల్లిలో..



సింగరేణి(కొత్తగూడెం): మొక్క నాటుతున్న దృశ్యం



సుజాతనగర్‌లో..